# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 62 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | శనివారం | 31-5 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

- నేవీ మౌనంగా ఉంటూనే శతృవుకు దడ పుట్టించింది
- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

**న్యూఢిల్లీ,మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను -మిగతా 2 లో



## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

- సుప్రీం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ, మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది. అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. -మిగతా 2 లో



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ

## పర్యటన వాయిదా..!

వాయిదా పడడంతో టీపీసీసీ పోస్టుల ఆశావహులు అసంతృప్తి

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా పడింది. దీంతో మంత్రి వర్గ విస్తరణ, టీ పీసీసీ పోస్టుల భర్తీ ఆశావహులకు ఆడియాశలు ఎదురయ్యాయి. సీఎం ఢిల్లీకి వెళ్లగానే మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం వెలువడుతుందని అందరూ భావించారు. కానీ ఆయన పర్యటన అర్థాంతరంగా వాయిదా పడడంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు సమాచారం.అయితే ఢిల్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు అందింది. శుక్రవారం పార్టీ -మిగతా 2 లో






### బ్రహ్మోస్‌తో పాక్‌కు

## నిద్రలేని రాత్రులు




- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కాన్పూర్ మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. -మిగతా 2 లో



### ఆ దయ్యాలు ఎవరో

## కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బీఆర్ఎస్-బీజేపీ బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న -మిగతా 2 లో

## కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి



- బీఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కేటీఆర్ ప్రసంగం

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని -మిగతా 2 లో



## కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

- 75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది
- ఆనాడే ఇందిర పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబద్, మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి -మిగతా 2 లో




## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

- ఈటలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కేసీఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్,మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు ఇచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. -మిగతా 2 లో

## తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు



**హైదరాబద్,**

రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, -మిగతా 2 లో

## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

### ఆపరేషన్ సిందూర్‌పై విమర్శల

- పీవోకేను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంత్ రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దతుగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బీజేపీకి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే -మిగతా 2 లో





# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

(మొదటి పేజి తరువాయి)

బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు.

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

(మొదటి పేజి తరువాయి)

ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

(మొదటి పేజి తరువాయి)

వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజి తరువాయి)

కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్టయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

(మొదటి పేజి తరువాయి)

అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు.

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

(మొదటి పేజి తరువాయి)

ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్‌ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

(మొదటి పేజి తరువాయి)

వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు-చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ

# పర్యటన వాయిదా..!

(మొదటి పేజి తరువాయి)

వ్యవహారాలపై చర్చించాలని హైకమాండ్ వారికి సూచించింది. కానీ రేవంత్ పర్యటన వాయిదా పడడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఆదివారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమైన సంగతి తెలిసిందే. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో మరిన్ని చర్చలు, సమావేశాల కోసం సోమవారం వారిని ఢిల్లీలోనే ఉండమని కోరారు. కానీ వారి అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో.. ముఖ్యమంత్రి రేవంత్ నిరాశతో హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. అయితే సీఎం, పీసీసీ ప్రెసిడెంట్ శుక్రవారం ఢిల్లీకి రావాలని ఏఐసీసీ మళ్లీ ఆదేశించింది. సీఎం మాత్రం ఢిల్లీకి వెళ్లకుండా హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. అయితే ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అపాయింట్‌మెంట్ ఖరారు కాకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్లలేదని గాంధీ భవన్ వర్గాల ద్వారా తెలిసింది.

## ఆ దయ్యాలు ఎవరో

# కవితే చెప్పాలి

(మొదటి పేజి తరువాయి)

కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్‌ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజి తరువాయి)

కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది. 30 నుంచి 40 కిలోమీట్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. జూన్ రెండో తేదీన రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది.

## 2025 మే 31, శనివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
**మాసం:** జ్యేష్ఠమాసం (అమాంత)
**పక్షం:** శుక్లపక్షం
**తిథి**
**పంచమి:** మే 30, రాత్రి 9:23 నుండి మే 31, రాత్రి 8:15 వరకు
**షష్ఠి:** మే 31, రాత్రి 8:15 నుండి జూన్ 1, రాత్రి 7:59 వరకు
**నక్షత్రం**
**పుష్య:** మే 30, రాత్రి 9:29 నుండి మే 31, రాత్రి 9:07 వరకు
**ఆశ్లేష:** మే 31, రాత్రి 9:07 నుండి జూన్ 1, రాత్రి 9:36 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
**సూర్యోదయం:** ఉదయం 5:45
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:42
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
**చంద్రోదయం:** ఉదయం 6:25
**చంద్రాస్తమయం:** రాత్రి 8:48
**శుభ సమయాలు**
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:47 నుండి 12:39 వరకు
**అమృతకాలం:** మధ్యాహ్నం 2:49 నుండి సాయంత్రం 4:23 వరకు


## ప్రభుత్వ బడిని కాపాడుకుందాం



**కల్వకుర్తి,మే 30( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యని పెంచుకొని మన ఊరి బడిని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ పెద్దలు,యువకులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచకపోతే, ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడంతో పాటు పాఠశాలను కూడా వేరే పాఠశాలకు బదిలీ చేస్తారని గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి. మీ ఊరి పాఠశాల మీరే కాపాడుకోవాలి అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దల ను, ఉపాధ్యాయ బృందం అభ్యర్థించడం జరిగింది.గ్రామ పెద్దల నుంచి పాఠశాల అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు తీసుకోవడంతోపాటు, ఉపాధ్యాయులుగా తమ నుండి ఇంకా మెరుగైన విద్యని నాణ్యమైన విద్యని బోధిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ ,గ్రామ పెద్దలు లక్ష్మయ్య , పోలే శ్రీశైలం, రొడ్డ ప్రభాకర్,అశోక్, కాంపల్లి రాములు, నానిఉపాధ్యాయులు ,రామేశ్వరయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ మరియు అంబేద్కర్ గారి ఆశయాలతో ముందుకు పోవాలి










-పార్టీ కోసం పార్టీ బలేపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
-అంబేద్కర్ గారి పై మరియు రాజ్యాంగంపై బిజెపి మంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలి
-సంస్థాగతంగా పార్టీ నిర్మాణం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
-రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు నాయకుల సిపారసు కాకుండా కాంగ్రెస్ వాదులకు నిజాయితీ గా పార్టీ ని నడిపే వారికే పార్టీ మండల, బ్లాక్ అధ్యక్ష పదవులు
- సిడబ్ల్యూసి సభ్యులు రాష్ట్ర డిలిమిటేషన్ చైర్మన్ చల్లా వంశీ చంద్ రెడ్డి
-ఇంఛార్జులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ధారా సింగ్
-పార్టీ ఆదేశానుసారారంగా నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణ తో నడుచుకోవాలి
-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పీసీబీ సభ్యులు బాలాజీ సింగ్



**కడ్తాల్, మే 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహాత్మా గాంధీ ఏఐసీసీకి అధ్యక్షుడిగా ఎన్నికై నూరేళ్లు పూర్తైన సందర్భంలో ఆయన అహింసా సిద్ధాంతాలు, సామరస్య మార్గాన్ని ప్రజల్లోకి చాటే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 'జై భీమ్ - జై బాపు - జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఉద్యమానికి ఊపునిచ్చేలా రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ నాయకులు, సీడబ్ల్యూసీ సభ్యులు, రాష్ట్ర డీలిమిటేషన్ చైర్మన్ చల్లా వంశీచంద్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, పార్టీ ఇంఛార్జ్ ధారా సింగ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డీసీసీ నర్సింహ రెడ్డి, పీసీబీ సభ్యులు బాలాజీ సింగ్ పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ నూతన మార్గాన్ని అవలంబించిందని, నాయకుల సిఫారసులకన్నా పార్టీ నిబద్ధత ఉన్న వారికే మండల, బ్లాక్, జిల్లా అధ్యక్ష పదవులు లభిస్తున్నాయని వంశీచంద్ పేర్కొన్నాడు. ప్రజల అభిమతాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీకి నిజాయితీగా పనిచేసే వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశాడు. కాంగ్రెస్ పునర్నిర్మాణానికి ఇది మైలురాయి కాబోతుందని తెలిపాడు. బీజేపీ నాయకులు, ముఖ్యంగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ రాజ్యాంగంపై చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్న పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత విమర్శలు కాదని, రాజ్యాంగ విలువలపై దాడిగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలన్నది ఈ సమావేశానికి ముఖ్య ఉద్దేశం. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను నమ్మిన ప్రతి కార్యకర్త ఉద్యమానికి చైతన్యంగా నిలవాలని నేతలు కోరారు. పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం ఐక్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన నిబద్ధత, కష్టపడి పనిచేసే తత్త్వం వల్లే పార్టీలో ముఖ్య బాధ్యతలు అందాయని, హైకమాండ్‌కు ఆయనపై నమ్మకం ఉందని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి చెప్పాడు. కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మా నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతీ శ్రీనివాస రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మండల అధ్యక్షుడు జగన్, మాడుగుల మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రవికాంత్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ్ రాజేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, జాంగీర్ అలీ, సత్యం యాదవ్, జాంగీర్ బాబా, రామచంద్ర నాయక్, వేణు పంతులు, అశోక్, శంకర్, రామకృష్ణ, రాజేందర్ గౌడ్, నరేష్ నాయక్, సందీప్, కుమార్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో మక్తల్ ఎమ్మెల్యే వాహనానికి ప్రమాదం

-ఎమ్మెల్యే శ్రీహరి ఇన్నోవా వాహనాన్ని ఢీకొన్న ఐ20 కార్
-తృటిలో తప్పిన ప్రమాదం



**షాద్ నగర్, మే 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబ్ నగర్ జిల్లా, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కు ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపుతో వెళ్తున్న TG 38 6669 నెంబర్ గల ఇన్నోవా కారును పక్కన నుండి వస్తున్న ఐ 20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఎమ్మెల్యే కారుకు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదనీ ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..

## హలో మాదిగ మే 31 న ఛలో వరంగల్

– నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్



**దేవరకొండ, మే 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మే31న వరంగల్ కు విచ్చేస్తున్నటువంటి, పద్మశ్రీ' మంద కృష్ణ మాదిగకి స్వాగతం పలకడానికి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాలు భారీగా తరలిరావాలని , మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ తెలిపారు, పద్మశ్రీ అవార్డు ను స్వీకరించి, తన జన్మభూమి వరంగల్ గడ్డ మీద మే 31వ తేదీన అడుగు పెట్టబోతున్న మన జాతి అధినేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకి వరంగల్ రైల్వే స్టేషన్ లో భారీ ఎత్తున మనమందరం ఘనంగా స్వాగతం పలకాలి. స్వాగత అనంతరం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రం వరకు వేలాది వాహనాలు & బైక్స్ తో ర్యాలీ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు కాళోజీ కళా క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో జాతిని ఉద్దేశించి మన అధినేత మంద కృష్ణ మాదిగ ప్రసంగిస్తారు. అనంతరం ఈ కార్యక్రమంలో, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు, రోహిత్, శివకుమార్, రాజేష్, తదితరులు.

## రాష్ట్రపతి అవార్డు గుండేటి యోగేశ్వర్ కు ఘన సన్మానం..



**కరీంనగర్, మే 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త, అంతర్జాతీయ జీవవైద్య సదస్సు అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(నీరు చెట్టు నేల) వాల్టా ఆక్ట్ అథారిటీ రాష్ట్ర సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గద్దె రవికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్, బూట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండెటి యోగేశ్వర్ కవి, రచయిత, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రకృతి ప్రేమికుడు రచయిత కవిగా అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రతిభను భారత ప్రభుత్వం గుర్తించి అప్పటి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ గోవింద్ గారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారనీ గుర్తు చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ను తాము కలవడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు సత్కారం చేయడం మర్చిపోలేని అనుభూతి కలిగించిందని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

**మహమ్మదాబాద్ మే 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎం నారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని నంచర్ల, దేశాయిపల్లి, చౌదర్ పల్లి, పెద్ద తాండా, సంగయపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకి ముగ్గు వేసి ఇంటి నిర్మాణానికి భూమి పూజ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇడ్లను అందజేస్తుందని కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని గతంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఎందరో పేదలకు నిర్మించి ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో. హౌసింగ్ ఏ ఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

### బిజెపి ఈస్ట్ , సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగా భారత మహారాణి అహల్యబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు..

–అహల్య బాయి గొప్ప మహారాణి...
–బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్...

**కరీంనగర్, మే 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ బిజెపి ఈస్ట్, సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో భారత మహారాణి అహల్య బాయి హోల్కర్ 300 వ జయంతి వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, . పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమాలకు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అహల్య బాయి కి ఘన నివాళులు అర్పించి, మాట్లాడారు. అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి తన 30 సంవత్సరాల పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు 108 శివలింగాలను ఏర్పాటు చేసిందన్నారు. అంతేకాకుండా కాశీ నుండి కన్యాకుమారి వరకు 157 ఆలయాలను పునరుద్ధరించి, విగ్రహ పునః ప్రతిష్ట చేశారని తెలిపారు. అలాగే విదేశీయులు ధ్వంసం చేసిన ఆలయాలను ఆమె తిరిగి నిర్మించారని, అనేక సత్రాలను ఏర్పాటు చేసిన మహనీయులు ఆమె అన్నారు. దానధర్మములతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్నలనలను , పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హోల్కర్ అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ద

### ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో వరి కొనుగోలు 2,37,500 మెట్రిక్ టన్నులు

–కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి , మే 30 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాసంగిలో ఇప్పటి వరకు 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి తెలిపారు. శుక్రవార 6744 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి ఆయా మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందన్నారు. వడ్లు తరలించడానికి శుక్రవారం 170 లారీల్లో ధాన్యం తరలించగ ఇప్పటి వరకు 160 లారీల వడ్లు మిల్లుల్లో దించుకోవడం జరిగిందనీ పేర్కొన్నారు ఇప్పటి వరకు 456 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

### నేడు మెదక్ ఎంపీ రఘునాథరావు రాక..




**మెదక్ జిల్లా–మే 30– మే 30 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి పిలుపు మేరకు మెదక్ జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు పుణ్యశ్లోక, లోకమాత, రాణి అహల్యబాయ్ హోల్కర్ 300వ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా రానున్నారన్నారు.కావున రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి యం ఎల్ ఎన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అవినీతి –అభివృద్ధికి శత్రు శక్తి!

అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తున్న దేశం అవినీతి అనే మహాయానాన్ని మోయలేక వెనుకడుగులు వేస్తోంది. ప్రజాస్వామ్యానికి పునాది అయిన విశ్వాసాన్ని నశింపజేస్తూ, సామాన్యుడి కలల్ని ఛిన్నాభిన్నం చేస్తూ, 'అభివృద్ధి'ను తలకిందులుగా చేసే శక్తిగా అవినీతి వ్యవస్థను కలుషితం చేస్తోంది.

వైద్య విద్యల నుంచి వంతెనల వరకూ, పోలీస్ స్టేషన్ నుంచి పనిముట్ల పంచాయితీ వరకూ లంచం ఇవ్వకపోతే పని జరగదన్న నమ్మకం ప్రజలలోనే కాదు, పాలకుల్లోనూ గాఢంగా వేళ్లూనింది. ఇది కేవలం పరిపాలనా లోపం కాదు .. ఒక సాంఘిక అపజయం.




**గణాంకాల వాస్తవాలు – ఆక్షేపణకు కాదు, ఆలోచనకు!**

2023లో CMS ఇండియా నిర్వహించిన అవినీతి సూచిక ప్రకారం, దేశవ్యాప్తంగా 47.44% ప్రజలు ప్రభుత్వ సేవలు పొందే క్రమంలో ఏదో రూపంలో అవినీతిని ఎదుర్కొన్నారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ గ్లోబల్ ఇండెక్స్‌లో భారత్ 180 దేశాల్లో 85వ స్థానంలో ఉంది.

ఇవి చూసి 'సగటు స్థాయి' అనిపించవచ్చు. కానీ రాష్ట్రాల వారీగా చూస్తే కొన్ని ప్రాంతాల్లో ఇది అంతకన్నా దారుణంగా ఉంది:

–ఉత్తరప్రదేశ్ – 81.2%
–బీహార్ – 76.4%
–రాజస్థాన్ – 75.0%
–మహారాష్ట్ర – 73.2%
–మధ్యప్రదేశ్ – 71.4%

ఇవే దేశానికి అవినీతి మార్గదర్శకాలు అవుతున్నాయంటే వింతే కాదు. రాష్ట్రాల పరిపాలనా లక్షణాలు, అధికారుల స్వభావం, రాజకీయాల ముద్ర %–% ఇవన్నీ గణాంకాల వెనుక నిగూఢంగా దాగివున్నాయనిపిస్తుంది.

**రంగాలవారీగా అవినీతి: ఎక్కడ తల ఎత్తుతోంది?**

**1. ప్రజా పనులు & మౌలిక సదుపాయాలు:**
రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, ఇళ్ల మంజూరులో కనీసం 40%–%50% వరకు అవినీతి ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాంట్రాక్టులకు కమీషన్‌లు కట్టడం, నాణ్యత లోపాలు ఇందులో భాగం.

**2. ఆరోగ్య రంగం:**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలంటే డాక్టర్లను, సిబ్బందిని 'మనసు మార్చే' లావాదేవీలు చేయాల్సిన స్థితి. ప్రైవేట్ ఆసుపత్రులు అత్యధిక బిల్లులతో రోగుల జేబు కోస్తున్నాయి. ఫార్మా లాబీల వల్ల మందుల ధరలలో అవినీతికి స్థానం కలిగింది.

**3. విద్యా వ్యవస్థ:**
అడ్మిషన్లలో డొనేషన్లు, నకిలీ అర్హతలు, లంచాల ద్వారా ఉద్యోగాలు, పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ – ఇవన్నీ కలిపితే విద్య మర్యాద కోల్పోయింది.

**4. భూమి&ఆస్తులు:**
ఇల్లు కొనాలన్నా, పాత భూమిని రిజిస్టర్ చేయాలన్నా ఉద్యోగి మౌనంగా చూస్తూ ఉంటే చాలు, మనం ఎంత ఇవ్వాలో అర్థమవుతుంది. ఇది నిత్య జీవితంలో భాగమైపోయింది.

**ప్రభుత్వ చర్యలు: మార్గం మంచిదే – కానీ ప్రయాణం?**

డిజిటల్ ఇండియా, ఆధార్ ఆధారిత సేవలు, పీఎం–జనధన్, RTI వంటి పథకాల వల్ల కొంత పారదర్శకత వచ్చింది. Direct Benefit Transfers (DBT) పథకాల వల్ల మధ్యవర్తిత్వం తగ్గింది. కానీ అవి సంపూర్ణ పరిష్కారం కావు.

అవినీతి నిరోధక చట్టాలున్నా, వాటి అమలు విషయంలో అనేక నిగ్రహాలు. ప్రత్యేకంగా రాజకీయ నాయకుల కేసుల్లో విచారణల జాప్యం, న్యాయస్థానాల్లో చిత్తశుద్ధి లేకపోవడం, అధికారులపై చర్యలు చేపట్టడంలో మందకొడితనం ప్రభుత్వ నిబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**ప్రజల పాత్ర – మార్పు అక్కడే మొదలవుతుంది**

ప్రభుత్వంపై తిట్లు కురిపించడమే కాదు, మనం ప్రతిరోజూ చేసే చిన్న అవినీతికీ వ్యతిరేకంగా నిలబడే ధైర్యం అవసరం. "ఏం చేస్తాం సార్, ఇలా అయితేనే పని అవుతుంది" అన్న మనస్థితి మారాలి. అవినీతిని ఎదుర్కొనాలని, ఫిర్యాదు చేయాలని, RTI లాంటి సాధనాల్ని వినియోగించాలని ప్రజల చైతన్యం అవసరం.

ఇంతలో సోషల్ మీడియా ద్వారా అవినీతి కథనాలు బయటపడుతున్నాయి. ఇది ఓ కొత్త విప్లవం. కానీ ఈ సమాచారం కంటే చర్యలే కీలకం.

**ఇంకా ఎదురవుతున్న సవాళ్లు**

–రాజకీయ వర్గీయత: పాలకుల ఆత్మీయులు, బెనామీల తీరుపై ప్రశ్నించే ధైర్యం లేకపోవడం.
–న్యాయ వ్యవస్థ ఆలస్యం: లంచాల కేసులు విచారణలో సంవత్సరాలు పడుతుండటం.
–చట్టాల్లో లోపాలు: లూఫోల్స్‌ను ఉపయోగించుకునే న్యాయనిపుణుల ఒత్తిళ్లు.
–ప్రజల్లో నిర్లక్ష్య ధోరణి: అవినీతిని ఎదుర్కొనే ధైర్యం కంటే పని జరగాలన్న అవసరమే ముందుంది.

**అవినీతి రహిత భారత్ – సాధ్యమే కానీ**

అవినీతి అంతమయ్యే రోజు వస్తుందని ఊహించాలంటే ఒక కలలా అనిపించొచ్చు. కానీ ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. దాని మొదటి అడుగు – "నాకు అవినీతి వద్దు" అన్న ఆత్మపరిశీలన.

అవినీతి మీద పోరాటం ఒక ప్రభుత్వ లక్ష్యం మాత్రమే కాదు – అది ప్రజా చైతన్యం, పౌరుల బాధ్యత, పరివర్తన కావలసిన సంస్కృతి. పిల్లలకే కాదు పెద్దలకూ నైతిక విలువలు నేర్పాల్సిన అవసరం ఉంది.

**మనం మారితేనే దేశం మారుతుంది**

అవినీతి అనేది లంచం తీసుకునే చేతిలో కాదు దాన్ని ఇచ్చే మన చేతిలోనూ మొదలవుతుంది. మనం మారితేనే దేశం మారుతుంది. ప్రతి అవినీతి క్షణం ఒక నిరుపయోగమైన నష్టం కాదు – అది భవిష్యత్తులో తరాలపై భారం. మనం బాధ్యతతో, స్పష్టతతో, చిత్తశుద్ధితో వ్యవహరిస్తే అవినీతి అన్న మహాయుద్ధంలో విజయం మనదే అవుతుంది.

**భారతదేశం భవిష్యత్తు – మన చేతుల్లో ఉంది!**

**వ్యాసకర్త**

నరేష్ దండు
సామాజిక కార్యకర్త



### ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలపై జేపీసీ ఛైర్మన్ కు టిఆర్టిఎఫ్ వినతి...



**హైదరాబాద్, మే 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించేలాగా తగు చొరవ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ చీఫ్ ప్యాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. పెన్షనర్ ల పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. పెన్షనర్లు, ఉపాధ్యాయుల కు సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని మారం జగదీశ్వర్ దృష్టికి లక్కిరెడ్డి సంజీవరెడ్డి తెచ్చారు. ఆర్థిక ప్రయోజనాల విషయంలో చాలా జాప్యం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ




**వెల్దండ మే 30 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని, బండో నిపల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,సహకారంతో,మెడికల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, భూపాల్ రెడ్డి,నిరంజన్ గౌడ్, దేవయ్య, అంజయ్య, అంజయ్య గౌడ్, నర్సిరెడ్డి, కృష్ణయ్య, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని ఒప్పించే పని చేస్తాం

**-రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం - ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి,మే 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారూ పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి - పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు.

రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు. వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు.

కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు.భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు.ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు.లిబి కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.


చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# వర్షపు నీటి పొదుపు - రైతుల సంక్షేమానికి కీలకం

**- రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్**



**హైదరాబాద్, మే 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్రంలో రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వర్షపు నీటిని సమర్థంగా నిల్వచేసుకోవడం అత్యవసరమని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని గొలుసుకట్టు చెరువులను మరింత మెరుగుపరిచి, వర్షపు నీటి నిల్వకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. జనవరి 25న మేజర్ ఇరిగేషన్ నుంచి మైనర్ ఇరిగేషన్‌ను విడదీసి చెరువులను అభివృద్ధి చేయాలని కోరిన అంశాన్ని ఈ లేఖ ద్వారా మళ్లీ గుర్తు చేశారు. అలాగే, చెరువుల నిర్వహణ బాధ్యతను నీటి సంఘాలకు అప్పగించడం ద్వారా వ్యవసాయానికి ప్రయోజనం కలుగుతుందని సూచించారు.

**వర్షపు నీటి నిల్వ కోసం రైతు కమిషన్ సూచనలు**

- చెరువు కట్టలను బలోపేతం చేయాలి.
- రైల్వే లైన్‌కు ఆనుకుని ఉన్న ట్యాంకులను సమర్థంగా మరమ్మతు చేయాలి.
- నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అన్ని అడ్డంకులను తొలగించాలి.
- మత్స్యకారుల వలలను తొలగించి నీటి ప్రవాహాన్ని సులభతరం చేయాలి.
- కల్వర్టులు, రోడ్డు వంతెనల వద్ద చెత్త, నిర్మాణ సామగ్రిని తొలగించాలి.
- అవసరమైతే అడ్డుకట్ట ఎత్తును తగ్గించి ప్రవాహానికి అనువుగా మార్చాలి.
- కట్టలు, తూముల పాయింట్లను బలోపేతం చేయడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.

# వికసిత కృషి సంకల్ప అభియాన్

**-రైతులకు ఆధునిక వ్యవసాయ మార్గదర్శకం**



**మాడుగుల, మే 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కృషి విజ్ఞాన కేంద్రం రంగారెడ్డి జిల్లా మరియు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త అధ్వర్యంలో మడుగుల్ గ్రామ రైతు వేదికలో "వికసిత కృషి సంకల్ప అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక వ్యవసాయ సాంకేతికత, నూతన రకాల పంటల విధానాలు, అధిక లాభం అందించే ఉద్యాన పంటల సాగు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం ఎలా అభివృద్ధి చెందుతుందో రైతులకు వివరించారు. ముఖ్యంగా, రైతులు తమ పొలంలో మట్టిని పరీక్షించి, అందులోని పోషక విలువలను అంచనా వేసుకొని సమతుల్య ఎరువులను ఎలా వినియోగించుకోవాలో శాస్త్రీయంగా తెలియజేశారు. వ్యవసాయంలో పశుపోషణకు విశేష ప్రాముఖ్యత ఉన్నందున, పశువులకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ విధానాలు, వివిధ రకాల గడ్డి జాతుల పోషక విలువలు వంటి అంశాలను శాస్త్రవేత్తలు సవివరంగా వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో మార్గనిర్దేశం చేశారు. కేంద్ర మట్ట పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డా. నాగార్జున కుమార్, డా. భార్గవి, డా. ప్రియా, డా. సుధీర్, డా. విజయకుమార్, డా. శ్రీకృష్ణ, డా. దిలీప్ శ్రాస్తవ్ హాజరై, సమగ్రంగా వివరణ ఇచ్చారు. అలాగే, వ్యవసాయ అధికారి శ్రీమతి అరుణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి జ్యోత్స్న, దుర్గా ప్రసన్న, భార్గవి, ప్రియాంక, నవ్య, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొని రైతులకు కీలక అంశాలను అందించారు.

# షాద్ నగర్ లో దాబాలో రూ. 3కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత..


- సైబరాబాద్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టివేత
-ఒకటిన్నర కిలోల హెరాయిన్ స్వాధీనం
-షాద్‌నగర్‌లోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా
-హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ పట్టివేత
-మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని పట్టుకున్న పోలీసులు




**షాద్ నగర్, మే 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** డ్రగ్స్‌ను ఎక్కడికి అక్కడ కట్టడి చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు.. కానీ గ్రామ స్థాయిల వరకు డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని అధికారులు గుర్తించ లేకపోతున్నారు.. ఏకంగా జాతీయ రహదారుల వెంబడి ఉన్న దాబాలు హోటల్స్‌లో ఈ డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతుంది.. హైదరాబాద్ శివారు ప్రాంతంలోని దాబాలలో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నారు.. మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మార్వాడి కొన్నాళ్ల క్రితం షాద్‌నగర్ ప్రాంతానికి వచ్చి దాబా ఏర్పాటు చేసుకున్నాడు.. మధ్యప్రదేశ్ నుంచి పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ని తీసుకువచ్చి తన కస్టమర్లకు అమ్ముతుండేవాడు. ఇటీవల కాలంలో సదరు డాబా యజమాని చనిపోయాడు. అయితే అందులో కుక్ గా చేరి చివరికి మేనేజర్ స్థాయికి చేరుకున్నారు.. డ్రగ్స్ ను మధ్యప్రదేశ్ నుంచి తెప్పించి అమ్మడం మొదలు పెట్టాడు.. ఎవరికి ఎలాంటి డ్రగ్స్ కావాలన్నా ఈజీగా అమ్మేస్తున్నారు.. సైబరాబాద్ పోలీసులకు వచ్చిన సమాచారంతో దాబాపై నిఘా పెట్టి డ్రగ్స్ పట్టుకున్నారు.. ఏకంగా కిలోన్నార హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపియంతో పాటు మరికొన్ని రకాల డ్రగ్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఏకంగా డ్రగ్స్ సూపర్ మార్కెట్‌ను పెట్టేసి అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు.. దాదాపు మూడు కోట్ల పైచిలుకు విలువచేసే డ్రగ్స్ ను అధికారులు స్వాధీన పరుచుకున్నారు.. దాబాలోని డ్రగ్స్ అమ్ముతుండగానే చూసి ఒక్కసారిగా అధికారులు అవ్వక్కయ్యారు.

# సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణకు బ్రేక్..!

**-మహబూబ్ నగర్ మున్సిపల్ నోటీసులు**
**- సూపర్ స్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ కు నోటీసులు**



**మహబూబ్ నగర్, మే 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రముఖ నటుడు మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని మహబూబ్ నగర్ మున్సిపల్ ప్రజా ప్రదేశంలో ఏర్పాటు చేసే ప్రక్రియపై కృష్ణ మహేష్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ కు మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు జారీ చేసింది. డీ. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ప్రజా రహదారులు, కాలిబాటలు, పక్కదారి మరియు ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో ఎటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి లేదా ఏదైనా నిర్మాణాన్ని నిర్మించడానికి ఎటువంటి అనుమతి ఇవ్వకూడదని మేము నోటీసులో నిర్ధారించారు. ప్రముఖ నటుడు మరియు మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత కృష్ణ విగ్రహ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని ఆదేశిస్తున్నాము అంటూ నోటీసులు జారీ చేశారు. ఇట్టి ప్రతులను కలెక్టర్ తో పాటు ఫిర్యాదు చేసిన ప్రవీణ్ కుమార్ కూడా పంపించారు. ప్రస్తుతానికి విగ్రహావిష్కరణకు బ్రేక్ పడింది. ఈ కార్యక్రమానికి సూపర్ స్టార్ కృష్ణ అల్లుడు సుదీర్ బాబు మరో యువ నటుడు గల్లా అశోక్ రావాల్సి ఉంది. ప్రస్తుతం కార్యక్రమం రద్దు కావడంతో కార్యక్రమం కొనసాగదు..

# ఘనంగా జరిగిన కొలిపాక వారి వివాహ వేడుకలు

**పెద్దపల్లిమే 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్‌బిబిఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో కొలిపాక బాపు శంకరమ్మ సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకుని ఏకైక కుమారుని కొలిపాక ప్రవీణ్ రవళిక నూతన దంపతులను ఈరోజు గోదావరిఖనిలో పలువురు పార్టీ నాయకులు మహంకాళి స్వామి కౌశిక హరి కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించినారు అన్నారు

# పాత్రికేయులు ప్రభుత్వం, ప్రజల మధ్య కీలక వారధి






## జర్నలిస్టులు సమాజానికి నిజమైన సమాచారం అందించేందుకు కృషి చేయాలి

## -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**అమ్రాబాద్, మే 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శుక్రవారం తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం, మన్ననూర్ అటవీ శాఖ సమావేశ మందిరంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పాత్రికేయులకు వివిధ అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షన జరిగిన ముగింపు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.

తెలంగాణ మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....... సమాజ నిర్మాణానికి మీడియా కూడా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉంటుందని మీడియా అకాడమీ చైర్మన్ అన్నారు. అందుకు అనుగుణంగానే ప్రతి జిల్లాలో సీనియర్ జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వాలని ఉద్దేశంతోనే మొట్టమొదటిగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని సీనియర్ పాత్రికేయులకు మెరుగైన జర్నలిజం కొనసాగించేందుకు శిక్షణా తరగతులను అందిస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా నుండి అధిక మొత్తంలో శిక్షణ తరగతులకు జర్నలిస్టులు హాజరు కావడానికి ఆయన అభినందించారు. నేటి వార్తా ప్రపంచం వేగంగా డిజిటలైజేషన్ వైపు వెళ్తోంది,మీడియా అకాడమీ త్వరలోనే హైదరాబాద్ పట్టణంలో ఒక వారం రోజుల పాటు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ శిక్షణ ద్వారా ఇప్పటికీ డిజిటల్ టూల్స్ లేదా కంప్యూటర్ వాడకంపై అనుభవం లేని పాత్రికేయులకు అవగాహన పెరుగుతుంది,. మీడియా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మాధ్యమం. అందుకే, ఈ రంగంలో పని చేసే ప్రతి పాత్రికేయుడు నైతికంగా, చట్టపరంగా అవగాహనతో ఉండటం అత్యంత అవసరం. ఇటువంటి శిక్షణా తరగతులు పాత్రికేయులకి నైతిక విలువలపై స్పష్టత, చట్టాలపై అవగాహనను అందించడంలో కీలకపాత్ర కీలక పాత్ర వహిస్తున్నాయని చైర్మన్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలక వారధిగా పనిచేస్తున్నారని, నిరంతరం సమాజానికి కొత్త విషయాలను తెలియజేస్తూ గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ఈ శిక్షణ తరగతులు జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత సమర్థవంతంగా తమ జర్నలిజవృత్తిని ప్రజల అవసరాల కోసం అమలు చేసేందుకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు సమాజానికి సమాచారం అందించే ముఖ్యమైన వృత్తిలో ఉన్న వారి బాధ్యతల బలం వాస్తవం, నైతికత, ప్రజల సంక్షేమం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఒక జర్నలిస్టుగా పని చేయడమనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు ౹ అది సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తివంతమైన సాధనంగా మారుతుంది. ప్రజలకు నిజమైన సమాచారం ఇవ్వడం ద్వారా వాళ్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తారని, జర్నలిస్టుల కు ఇది ఒక పెద్ద బాధ్యత అని జిల్లా కలెక్టర్ వివరించారు.



జర్నలిస్టులు సమాజంపై ప్రభావం చూపే పాత్రధారులు కావడంతో, వారి వ్యాసాల ద్వారా సామాజిక మార్పు కూడా తేవచ్చు, వారు రాసే కథనాలు కొన్నిసార్లు ప్రభుత్వ విధానాల్లో మార్పులకు దారితీయవచ్చు, అలాగే, సామాజికంగా తక్కువగానే చూస్తున్న సమస్యలపై ప్రజల దృష్టిని ఆకర్షించి చర్చను ప్రారంభించగలుగుతారని జిల్లా కలెక్టర్ తెలిపినారు. జర్నలిజం కూడా ఒక విలువైన బాధ్యత. జర్నలిస్టులు తమ పనిని నైతిక విలువలతో చేయాలి. అవి నిబద్ధత, నిజాయితీ, ధైర్యం, బాధ్యత ౹ ఇవన్నీ కలిసే జర్నలిస్టుల నైతికతను నిర్మించాయి, వారి కథనాలు చదివే ప్రజలు నిజాన్ని తెలుసుకునే అవకాశం కలిగి ఉండాలి. ఒక మంచి జర్నలిస్టు ఎప్పుడూ నిజానికి తోడుగా నిలవాలన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు పోషిస్తున్నారని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అవినీతిని, ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యత జర్నలిస్టుల దని, ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు ప్రభుత్వాన్ని లేదా సంస్థలను ప్రశ్నించగలుగుతారు. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రక్రియ. కొన్ని సందర్భాల్లో, నిజాలను వెలికితీయడం చాలా రిస్క్ తో కూడుకున్న పని అవుతుంది. అయినా, నిబద్ధతతో కూడిన జర్నలిస్టు సత్యాన్ని వెలుగులోకి తేవాలన్న సంకల్పంతో ముందుకు వెళతారు. జర్నలిస్టు బాధ్యత అనేది చాలా విస్తృతం. అది కేవలం వార్తల రచయితగా ఉండటం కాదు, అది ప్రజల పక్షాన నిలిచే ధైర్యవంతుడిగా, సమాజం ముందు సత్యాన్ని నిలబెట్టే పరిశోధనాత్మక వ్యక్తిగా ఉండడమే. ఇవన్నీ కలిసే జర్నలిజాన్ని ఒక పవిత్రమైన వృత్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ప్రస్తుత తరుణంలో మీడియా స్వరూపం మారిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మీడియా మిత్రులకు జిల్లా కలెక్టర్ వివరించారు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం ద్వారా 41,000 దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినయి, అదేవిధంగా గత సంవత్సరం జిల్లాలో 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం అందుకు భిన్నంగా 1 లక్ష 18 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇంత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసినప్పుడు అక్కడక్కడ ఏర్పాటైన చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరిస్తూ వరి కొనుగోలు ప్రక్రియను 100% పూర్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పలువురు మీడియా ప్రతినిధులు జిల్లాలో జరుగుతున్న పలు సంఘటనల విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఆయన ఘటనలకు సంబంధించి తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ పత్రికేయులకు హామీ ఇచ్చారు. పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల అలవాట్లను రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్న అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాతృ మరణాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని అందుకు ఉదాహరణగా ఇటీవలే ప్రైవేట్ ఆసుపత్రి పై తీసుకున్న చర్యలపై అంశాలపై కూడా కలెక్టర్ వివరించారు.

నాగర్ కర్నూలు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక భూమిక పోషిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పోషిస్తున్నారని అందుకు జిల్లా జర్నలిస్టులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని 20 మండలాలు, 4,నియోజకవర్గాలు, జిల్లాస్థాయిలో 450 మందికి పైగా జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరీ చేశామన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ విషయాన్ని జిల్లా యంత్రాంగం పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మీడియా సహకారంతో ప్రజలకు సామాజిక భద్రతను కల్పించేందుకు మీడియా సహాయ సహకారాలను తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సామాజిక భద్రతను పరిరక్షించేందుకు మీడియా సహాయ సహకారాలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రసారం చేసేటప్పుడు పూర్వపారాలను ఒకసారి అవగాహన చేసుకుని ప్రసారం చేయాలని, ఒక వ్యక్తి హక్కులను భంగం కలిగించకుండా ఉండేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందని, గతంలో మీడియా పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే ప్రసారం చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగంతో పాటు మీడియా పనిచేయాలని కోరారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు మీడియా కూడా నాంది పలకాలని ఎస్పీ కోరారు. జిల్లాలో డ్రగ్స్ గంజాయి పై మీడియా వేసిన ప్రశ్నలకు ఎస్పీ కులంకషంగా సమాధానాలు ఇచ్చారు.అందుకు జిల్లాలో చేపట్టిన భద్రతాపరమైన అంశాలను కలెక్టర్ వివరించారు. అదేవిధంగా ఎక్కడైనా డ్రగ్స్ విషయంలో సమాచారం అందించేందుకు ఒక ఫోన్ నెంబర్ ఇస్తామని సమాచారాన్ని గోప్యంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తోట భావనారాయణ, రాష్ట్రస్థాయి నుండి శిక్షణ అందించేందుకు వచ్చిన సీనియర్ పాత్రికేయులు, జిల్లా నుండి శిక్షణ పొందుతున్న సీనియర్, జూనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకునేందుకే జీపీఓల నియామకం...

## -జీపీఓల పరీక్ష ఫలితాలు విడుదల పట్ల హర్షం
## -సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన డిసిఏ అధ్యక్షులు లచ్చిరెడ్డి...

**హైదరాబాద్, మే30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వహించారు. శుక్రవారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష,



కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్ల సంఘం సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, తెలంగాణ తహశీల్దార్ల సంఘం, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మహిళా విభాగాల రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాధ, సుజాత చౌహాన్, జీపీఓ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.